సంపుటి :04 | సంచిక :99 | పేజీలు :06 | www.aksharadarbar.com

అక్షర దర్బార్
Voice of the People
వెల ₹5
శనివారం 16, మే 2026



# భగీరథ్ పారిపోవడం తప్పు

ఫోక్సో కేసులో నిందితుడిగా ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పరారీలో ఉండటంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. చట్టం ముందు ఎవరైనా సమానులేనని, పారిపోవడం వల్ల సమస్యకు పరిష్కారం దొరకదని ఆయన స్పష్టం చేశారు. బండి సంజయ్ తన కుమారుడిని తక్షణమే పోలీసు స్టేషన్‌లో అప్పగించి, తన నైతిక బాధ్యతను చాటుకోవాలని సీఎం హితవు పలికారు.

– అక్షరదర్బార్, హైదరాబాద్

- బండి సంజయ్ నైతిక బాధ్యత వహించాలి
- కుమారుడిని వెంటనే పోలీసులకు అప్పగించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

02




- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ
- జాయింట్ సర్వేతో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల ప్రజాప్రతినిధులతో ఉన్నత స్థాయి సమీక్ష

## అర్హులైన ప్రతి పేదవాడికీ

# ఇందిరమ్మ ఇల్లు

పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం ఒక నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీక అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎ రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును ఒక నిరంతర ప్రక్రియగా చేపట్టిందని ఆయన స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వంద శాతం సబ్సిడీతో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. శుక్రవారం హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, దనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, పి బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. – అక్షరదర్బార్, వరంగల్

02

# ఉద్యమకారుల గుర్తింపునకు కమిటీ

- చైర్మన్ గా కే కేశవరావు
- త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశాలు

02



# గిరిజన వర్సిటీలో అద్భుతం

- తవ్వకాల్లో 'కాకతీయ' కాలం నాటి నిధి? బయటపడ్డ పురాతన ఆలయ ఆనవాళ్లు
- భూగర్భం నుంచి దూసుకొచ్చిన నాగుపాములు
- పరుగులు తీసిన కార్మికులు.. నిలిచిన పనులు
- రంగంలోకి దిగిన అధికారులు




ములుగు జిల్లాలోని ప్రతిష్టాత్మక సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శాశ్వత ప్రాంగణ నిర్మాణ పనుల్లో అద్భుతమైన, అదే సమయంలో భీతిగొలిపే దృశ్యాలు చోటుచేసుకున్నాయి. వర్సిటీ ప్రహరీ గోడ పునాదుల కోసం జరుపుతున్న తవ్వకాల్లో శతాబ్దాల నాటి పురాతన కట్టడాల శిథిలాలు బయటపడగా, అదే సమయంలో భూగర్భం నుంచి భారీ సర్పాలు ప్రత్యక్షమవ్వడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. విశ్వవిద్యాలయ ప్రాంగణం చుట్టూ సుమారు 8.07 కిలోమీటర్ల మేర శాశ్వత ప్రహరీ గోడను నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా జేసీబీలతో పునాదుల కోసం లోతుగా తవ్వకాలు జరుపుతుండగా, భూగర్భంలో భారీ రాతి శిలలతో కూడిన నిర్మాణాలు బయటపడ్డాయి. ఇవి పురాతన ఆలయ తరహా నిర్మాణాలని, చెక్కిన రాళ్లు, స్తంభాల ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ప్రాంతం యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి సమీపంలో ఉండటంతో, ఇవి కాకతీయుల కాలం నాటి ఉప ఆలయాలు లేదా ఆనాటి చారిత్రక కట్టడాల శిథిలాలు కావచ్చని చరిత్రకారులు భావిస్తున్నారు.

– అక్షరదర్బార్, ములుగు

05



# ఉద్యమకారుల గుర్తింపునకు కమిటీ

- చైర్మన్ గా కే కేశవరావు
- త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశాలు

అక్షరదర్బార్, వరంగల్ : తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలు, త్యాగాలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం జీఓ ఆర్టీ నం.679 జారీ చేసింది. ఉద్యమంలో కొందరు ప్రాణత్యాగం చేయగా, మరికొందరు శారీరక వైకల్యానికి గురయ్యారు. పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యంలో, వారి సేవలను అధికారికంగా గుర్తించాలని చాలాకాలంగా ఉన్న డిమాండ్‌పై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

### కమిటీ చైర్మన్‌గా కే కేశవరావు

ఈ కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ, విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి నియమితులయ్యారు. సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ముందుగా స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. ఆ ప్రమాణాల ఆధారంగా ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేస్తుంది. అనంతరం వారికి ఎలాంటి గుర్తింపు, గౌరవం, సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది.

### త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశం

కమిటీ అవసరమైతే అధికారులను పిలిపించుకోవచ్చు. సమాచారం సేకరించవచ్చు. సమావేశాలు నిర్వహించవచ్చు. అవసరమైన ఇతర వ్యక్తులు, అధికారులను కూడా సంప్రదించవచ్చు. కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి వీలైనంత త్వరగా సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు కమిటీకి అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# భద్రఖాళీ అమ్మవారి రథం

- నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా భద్రఖాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. భద్రఖాళీ ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారి మాడవీధుల ద్వారా జరిగే విశేష సేవల కోసం నూతనంగా నిర్మిస్తున్న రథం పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు, పాలక మండలి సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు, అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు

- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ
- జాయింట్ సర్వేతో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల ప్రజాప్రతినిధులతో ఉన్నత స్థాయి సమీక్ష




అక్షరదర్బార్, వరంగల్ : పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం ఒక నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీక అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎ రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును ఒక నిరంతర ప్రక్రియగా చేపట్టిందని ఆయన స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వంద శాతం సబ్సిడీతో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. శుక్రవారం హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, దనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, పి బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### తొలి విడత విజయవంతం..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. తొలి విడతలో 3 లక్షలకు పైగా ఇండ్లు మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, అందులో 50 వేల గృహ ప్రవేశాలు కూడా పూర్తయ్యాయని వెల్లడించారు. మిగిలిన రెండు లక్షల ఇండ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉందని, మరో రెండు నెలల్లో ఇవి పూర్తవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున కేటాయించామని, ఐటీడీఏ ప్రాంతాలకు అదనంగా ఇండ్లు ఇచ్చామని చెప్పారు. జూన్ 2న ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు దక్కే వరకు 3వ, 4వ విడతలుగా ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

### పాత లబ్ధిదారులకూ ఛాన్స్..

ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద కేవలం రూ.20 వేల వరకు సహాయం పొంది, ఇల్లు పూర్తికాని వారికి కూడా ఇప్పుడు కొత్తగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. పేదవాడు తన పూరి గుడిసె స్థానంలో ఇల్లు నిర్మించుకుంటే ఫారెస్ట్ అధికారులు కానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని ఆదేశించారు. బేస్ మెంట్ కోసం చెరువుల నుంచి మట్టి తరలిస్తే రెవెన్యూ, పోలీసులు అడ్డు చెప్పకుండా చూడాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పేదల కోసం సేకరించిన భూముల్లో మిగిలి ఉన్న స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

### నెలాఖరుకల్లా 'డబుల్ బెడ్ రూమ్' లబ్ధిదారుల ఎంపిక

వివిధ నిర్మాణ దశల్లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లన్నింటికీ ఈ నెలాఖరుకల్లా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో విద్యుత్, మంచినీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను వెంటనే కల్పించాలన్నారు. లబ్ధిదారుల అసోసియేషన్ల ద్వారా పనులను వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చే ఉచిత ఇసుకను సమీప ప్రాంతాల్లోనే అందుబాటులో ఉంచాలని సూచించారు.

### రోవర్స్ సర్వేతో భూ వివాదాలకు ముగింపు

ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో అటవీ భూములు ఎక్కువగా ఉన్నందున రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య ఉన్న సరిహద్దు వివాదాలకు 'జాయింట్ సర్వే' ద్వారా శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం కొత్తగా కొనుగోలు చేసిన ఆధునిక 'రోవర్స్' సాంకేతికతతో పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్ట్ భూముల మధ్య ఉన్న వివాదాలకు ముగింపు పలకాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ వీపీ గౌతమ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహేత్ బాజ్పాయ్, డాక్టర్ సత్య శారద, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భగీరథ్ పారిపోవడం తప్పు

- బండి సంజయ్ నైతిక బాధ్యత వహించాలి
- కుమారుడిని వెంటనే పోలీసులకు అప్పగించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అక్షరదర్బార్, హైదరాబాద్ : ఫోక్సో కేసులో నిందితుడిగా ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పరారీలో ఉండటంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. చట్టం ముందు ఎవరైనా సమానులేనని, పారిపోవడం వల్ల సమస్యకు పరిష్కారం దొరకదని ఆయన స్పష్టం చేశారు. బండి సంజయ్ తన కుమారుడిని తక్షణమే పోలీసు స్టేషన్‌లో అప్పగించి, తన నైతిక బాధ్యతను చాటుకోవాలని సీఎం హితవు పలికారు.

### కింద స్థాయి నుంచి వచ్చిన నాయకుడు..

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బండి సంజయ్ రాజకీయాల్లో కింది స్థాయి నుంచి ఎంతో కష్టపడి పైస్థాయికి ఎదిగిన నాయకుడని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తికి నేడు కుమారుడి ప్రవర్తన, తీసుకున్న నిర్ణయాల వల్ల తలవంపులు రావడం విచారకరమన్నారు. "తప్పైనా, ఒప్పైనా బండి సంజయ్ ధైర్యంగా నిలబడి సమాధానం చెప్పాలి. చట్టానికి సహకరించడం ద్వారానే వ్యవస్థపై గౌరవం పెరుగుతుంది." అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

### పారిపోతే సమస్య తీరదు

ఎలాంటి కేసులనైనా చట్టబద్ధంగా, ధైర్యంగా ఎదుర్కోవాలే తప్ప.. తప్పించుకు తిరగడం సరైన పద్ధతి కాదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భగీరథ్ చేసిన పని తప్పా, ఒప్పా అనేది విచారణ అధికారులు తేలుస్తారని, అంతవరకు చట్టానికి సహకరించాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపై ఉందన్నారు.

### అప్పగిస్తేనే గౌరవం పెరుగుతుంది

బండి సంజయ్ తక్షణమే స్పందించి తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలని సీఎం పేర్కొన్నారు. అలా చేయడం వల్ల సమాజంలో, రాజకీయంగా బండి సంజయ్ గౌరవం మరింత పెరుగుతుందే తప్ప తగ్గదని ఆయన సూచించారు. చట్టాన్ని గౌరవించి, విచారణకు సహకరించడం ద్వారానే నిజానిజాలు బయటకు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

- వంగల రాగసుధ
- కేంద్ర మంత్రి కుమారుడైతే చట్టం వర్తించదా?
- పోక్సో కేసు నమోదు చేయాలని ఐద్వా డిమాండ్

అక్షర దర్బార్, నర్సంపేట: బీజేపీ నేతల కుటుంబాలకు చట్టాలు వర్తించవా అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ ప్రశ్నించారు. శుక్రవారం నర్సంపేటలోని కారల్ మార్క్స్ కాలనీలో జరిగిన మహిళా సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. 17 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటనలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పేరు రావడం దిగ్భ్రాంతికరమన్నారు. "బేటీ బచావో" అని నినాదాలు ఇచ్చే బీజేపీ నేతలు, తమ కుటుంబ సభ్యులు తప్పు చేస్తే ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. సాధారణ వ్యక్తి అయితే ఈపాటికి అరెస్టులు జరిగేవని, రాజకీయ ఒత్తిళ్లతో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, హైకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఉపాధి కూలీలు ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పనులను పరిశీలించిన దుగ్గొండి సర్పంచ్ ప్రశాంత్

అక్షర దర్బార్, దుగ్గొండి: ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని దుగ్గొండి గ్రామ సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ సూచించారు. శుక్రవారం మండలంలోని బండా రుపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన ఈజీఎస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వేసవి తీవ్రత దృష్ట్యా కూలీలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని కోరారు. ఎండ తాకిడి పెరగకముందే, అంటే ఉదయం వేళల్లోనే పనులను ముగించుకోవాలని సూచించారు. పనుల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, సిబ్బంది కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.



## పరకాలలో 'డ్రైనేజీ' గోడు

- వినూత్నంగా నిరసన
- వార్డు సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే: 21వ వార్డు వాసుల ఆగ్రహం



అక్షరదర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని 21వ వార్డులో నెలకొన్న డ్రైనేజీ, సీసీ రోడ్ల దుస్థితిపై స్థానిక ప్రజలు, యువకులు శుక్రవారం వినూత్నంగా నిరసన చేపట్టారు. ఫ్లెక్సీలు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ వార్డులో మురుగునీటి పారుదల లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎండగట్టారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ నడిబొడ్డున ఉన్న సమస్యలను విస్మరించడం దారుణమని విమర్శించారు. విజయపాల్ రెడ్డి ఆస్పత్రి నుండి నటరాజ్ థియేటర్ వరకు కొత్త సీసీ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు చక్రితో పాటు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడీ వినాశనకర విధానాలతో సామాన్యులపై భారాలు

- పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను ఉపసంహరించుకోవాలి
- పెద్దారపు రమేష్



అక్షర దర్బార్, నర్సంపేట: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వినాశనకర విధానాల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు పడుతున్నాయని ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మండిపడ్డారు. శుక్రవారం నర్సంపేటలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే కేంద్రం పనిచేస్తోందని విమర్శించారు. అధికారంలోకి రాకముందు ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన మోడీ, ఇప్పుడు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ధరల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, తక్షణమే ఈ పెంపును ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్త ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

## కేంద్రం ప్రకటించిన ఎంఎస్‌పీ రైతులకు నిరాశే!

- సాగు ఖర్చులకు సరిపోని మద్దతు ధరలు: కిషన్ రావు
- వరుసగా పెరుగుతున్న ఎరువులు, డీజిల్ ధరలు



అక్షరదర్బార్, పరకాల: కేంద్ర ప్రభుత్వం 2026-27 ఖరీఫ్ సీజన్‌కు ప్రకటించిన కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పీ) రైతుల ఆశలపై నీళ్లు చల్లాయని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు విమర్శించారు. విత్తనాలు, ఎరువులు, డీజిల్ మరియు కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిన తరుణంలో, వరికి కేవలం రూ. 72, మొక్కజొన్నకు రూ. 10 మాత్రమే పెంచడం హాస్యాస్పదమని మండిపడ్డారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పెట్టుబడిపై 50 శాతం లాభం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రైతులు నష్టపోకుండా ఉండాలంటే పత్తిని సీసీఐ ద్వారా, ఇతర పంటలను ప్రభుత్వ సంస్థల ద్వారా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కోరారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

- సర్పంచ్ కమలాకర్
- ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బొబ్బరోనిపల్లి సర్పంచ్



అక్షర దర్బార్, దుగ్గొండి: రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని బొబ్బరోనిపల్లి సర్పంచ్ శెంకెశి కమలాకర్ సూచించారు. శుక్రవారం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం సన్న, దొడ్డు రకాలకు నిర్ణయించిన మద్దతు ధరల ప్రకారం కొనుగోళ్లు జరుగుతాయని, రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్యామ్, ఏపీఎం రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో

## ఎస్సీ విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



అక్షర దర్బార్, మహబూబాబాద్: హైదరాబాద్ బేగంపేటలోని ప్రతిష్ఠాత్మక హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఒకటో తరగతిలో ప్రవేశం పొందేందుకు మహబూబాబాద్ జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్ణీత నమూనాలో నింపి ఈ నెల 14 నుండి 29వ తేదీలోపు మహబూబాబాద్‌లోని జిల్లా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ప్రవేశం కోరే విద్యార్థులు 01.06.2019 నుండి 31.05.2020 మధ్య జన్మించి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2.00 లక్షల లోపు ఉండాలని స్పష్టం చేశారు. దరఖాస్తుతో పాటు తహసీల్దార్ లేదా మున్సిపల్ కమిషనర్ జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను జత చేయాల్సి ఉంటుంది. అందిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం లాటరీ (డ్రా) పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ఆయన వివరించారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాలలో హాస్టల్ వసతి ఉందని, దరఖాస్తు ఫారాలు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్యాలయంలో పని వేళల్లో లభిస్తాయని అధికారులు వెల్లడించారు. జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# మద్దెల బాబు కుటుంబానికి చల్లా ధర్మారెడ్డి పరామర్శ

అక్షరదర్బార్, పరకాల: పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మద్దెల బాబు (రాజయ్య) అకాల మరణం పట్ల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం నాగారం చేరుకున్న ఆయన బాబు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మద్దెల బాబు మరణం పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నరహరి కుటుంబానికి రూ. 14 వేల ఆర్థిక సాయం



అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కందగట్ల నరహరి ఇటీవల మరణించగా, ఆయన కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ కమిటీ అండగా నిలిచింది. శుక్రవారం పార్టీ శ్రేణులు బాధితులకు రూ. 14,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వైద్యుల వెంకట రాజిరెడ్డి, సర్పంచ్ గజ్జి ఐలయ్య, వార్డు మెంబర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మొగుళ్లపల్లిలో నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి

○ పరకాల డిఎంకు సర్పంచ్ వినతి.. వారం రోజుల్లో ప్రారంభానికి హామీ



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి గ్రామంలో గతంలో నిలిపివేసిన నైట్ హాల్ట్ బస్సును తిరిగి పునరుద్ధరించాలని సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ కోరారు. శుక్రవారం పరకాల డిపో మేనేజర్ రాంప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాత్రి 8:30కు పరకాల నుండి బయలుదేరే బస్సు మొగుళ్లపల్లిలో బస చేస్తే, ఉదయం జమ్మికుంటకు వెళ్లే ప్రయాణికులకు మరియు హైదరాబాద్ రైలు పట్టుకునే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిఎం, వారం రోజుల్లో బస్సును పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

# అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన సుంకరి సాయి కృష్ణ (27) అనే యువకుడు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సాయి కృష్ణ, జీవితంపై విరక్తి చెంది శుక్రవారం ఉదయం గ్రామంలోని నల్లాల బావిలో దూకినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి వెంకట రాజం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మొగుళ్లపల్లి ఎస్సై సురేష్ వెల్లడించారు.

# హుస్సేన్ పల్లిలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

○ పంట అవశేషాలు కాల్చవద్దు భూసారం పెంచుకోవాలి

○ శాస్త్రవేత్తల సూచన




అక్షర దర్బార్, శాయంపేట: రైతులు పంట కోతల అనంతరం మిగిలిన అవశేషాలను తగులబెట్టకుండా, వాటిని నేలలో కలిపి భూమి సారాన్ని పెంచుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. హుస్సేన్ పల్లిలో నిర్వహించిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమంలో ప్రొఫెసర్ డా. బి. విద్యాధర్, ఏఓ ప్రియదర్శిని మాట్లాడారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేలలోని సూక్ష్మజీవులు, నత్రజని, భాస్వరం వంటి పోషకాలు నష్టపోతాయని హెచ్చరించారు. వ్యర్థాలను త్వరగా కుళ్లించేందుకు పూసా డీకంపోజర్, ట్రైకోడెర్మా వంటి పద్ధతులను వాడాలని ప్రాయోగికంగా వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప సుధాకర్, ఏఈఓ జ్యోత్స్న మరియు రైతులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు 'సీసీ కెమెరా' రక్షణ కవచం

○ సీఐ సుధాకర్ రెడ్డి

○ మైలారం గ్రామంలో కెమెరాల ఏర్పాటుకు రూ. 25 వేల విరాళం



అక్షర దర్బార్, శాయంపేట: నేరాల నియంత్రణలో ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి అన్నారు. శాయంపేట మండలం మైలారం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ కమిటీ తీర్మానం చేసి, నాలుగు సోలార్ కెమెరాల కోసం రూ. 25,000 నగదును సమకూర్చారు. ఈ మొత్తాన్ని సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై పరమేశ్వర్ సమక్షంలో టెక్నీషియన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని ప్రజలు, పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# నకిలీ, బీటీ-3 విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

○ ఎస్సై సతీష్

○ చిట్యాలలో విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ

అక్షర దర్బార్, చిట్యాల: రైతులకు నకిలీ విత్తనాలు లేదా అనుమతి లేని బీటీ–3 పత్తి విత్తనాలను విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. శుక్రవారం పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు కలిసి మండల కేంద్రంలోని పలు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి విక్రయ కేంద్రం తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్‌ను నిర్వహించాలని, రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు కూడా లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనాలని, ఎక్స్‌పైరీ డేట్ గమనించాలని సూచించారు. ఎవరైనా రహస్యంగా బీటీ–3 విత్తనాలు అమ్మితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓలు దీపక్, సన్నీ పాల్గొన్నారు.






# పాట సమాజంలో చైతన్యం నింపాలి

○ నాయినేని సంపత్ రావు

○ దాసారపు నరేష్ 'మరిచేపోయావా మనసా' సిడి ఆవిష్కరణ

అక్షర దర్బార్, చిట్యాల: సమాజంలో పాట ఎంతో చైతన్యవంతమైనదని, పాట ద్వారా లోకాన్ని మార్చవచ్చని ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత నాయినేని సంపత్ రావు అన్నారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో తిరుమలపూర్‌కు చెందిన దాసారపు నరేష్ రచించిన "మరిచేపోయావా మనసా.. మారిపోయావా.." అనే జానపద గీత సి.డిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షణికావేశంలో ప్రేమ పేరుతో యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులను మోసం చేయొద్దని హితవు పలికారు. నరేష్ మరిన్ని చైతన్య గీతాలు రాయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోలేపాక శ్రీనివాస్, గాయకులు మధు, ప్రతాప్, రోజా తదితరులు పాల్గొన్నారు.

# అలసత్వం వహిస్తే సహించేది లేదు

- ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



అక్షరదర్బార్, ఆత్మకూరు: పోలీస్ చెక్ పోస్టుల్లో సిబ్బంది తప్పని సరిగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. గోవులతో పాటు మూగ జీవాల అక్రమ రవాణా నియంత్రణ చేసేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దుల్లో ప్రత్యేకంగా పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్టుల్లో సిబ్బంది పనితీరును పరిశీలించేందుకు వరంగల్ సీపీ శుక్రవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కటాక్షపూర్ పోలీస్ చెక్‌పోస్ట్‌ను అకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో భాగంగా ముందుగా పోలీస్ కమిషనర్ చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించడంతో పాటు, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ చెక్‌పోస్ట్‌లో రికార్డుల నిర్వహణ, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకోని చెక్‌పోస్ట్‌లో సిబ్బంది కోసం ఎయిర్‌కూలర్, మంచినీటి ఏర్పాట్లను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సీపీ చెక్‌పోస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పోలీస్ సిబ్బంది నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా ఇక్కడ నియమించబడిన సిబ్బందిలో సగం మంది తనిఖీ నిర్వహించాలని, మరో సగం మంది విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుందని, ముఖ్యంగా ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేయాలని, కంటైనర్లను సైతం తనిఖీ చేయాల్సి ఉంటుందని, విధి నిర్వహణలో చెక్‌పోస్ట్ సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదని సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. సీపీ వెంట ఆత్మకూర్ ఇన్ స్పెక్టర్ సంతోష్ ఉన్నారు.

# వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు

- ఇప్పటివరకు 59,016 టన్నుల కొనుగోలు
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



అక్షరదర్బార్, హనుమకొండ: జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 59,016 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ధాన్యాన్ని 16 బాయిల్డ్ రైస్ మిల్లులు, 23 రా రైస్ మిల్లులు, ఎస్‌డబ్ల్యూసీ గోదాములు, ప్రైవేట్ గోదాములకు తరలిస్తూ దిగుమతి చేస్తున్నట్లు తెలిపారు. 11,460 మంది రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయగా, రూ.104.49 కోట్ల చెల్లింపులు చేసినట్లు వెల్లడించారు. ధాన్యం దిగుమతి జరుగుతున్న అన్ని ప్రాంతాల్లో ఎస్‌డబ్ల్యూసీ ఆధ్వర్యంలో హమాలీలను ఏర్పాటు చేసి వేగంగా అన్‌లోడింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వస్తే వెంటనే తూకం వేసి సంబంధిత మిల్లులు, గోదాములకు తరలించే చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూసీ అధికారులను మరింత మంది హమాలీలను ఏర్పాటు చేసి ధాన్యం దిగుమతిలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం చేయకుండా వెంటవెంటనే నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు, రవాణా, దిగుమతి ప్రక్రియల్లో ఎవరైనా అలసత్వం ప్రదర్శించినట్లయితే సంబంధిత అధికారులపై క్రమశిక్షణా చర్యలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# గిరిజన వర్సిటీలో అద్భుతం

- తవ్వకాల్లో 'కాకతీయ' కాలం నాటి నిధి? బయటపడ్డ పురాతన ఆలయ ఆనవాళ్లు
- భూగర్భం నుంచి దూసుకొచ్చిన నాగుపాములు
- పరుగులు తీసిన కార్మికులు.. నిలిచిన పనులు
- రంగంలోకి దిగిన అధికారులు

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లాలోని ప్రతిష్టాత్మక సమ్మక్క–సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శాశ్వత ప్రాంగణ నిర్మాణ పనుల్లో అద్భుతమైన, అదే సమయంలో భీతిగొలిపే దృశ్యాలు చోటుచేసుకున్నాయి. వర్సిటీ ప్రహరీ గోడ పునాదుల కోసం జరుపుతున్న తవ్వకాల్లో శతాబ్దాల నాటి పురాతన కట్టడాల శిథిలాలు బయటపడగా, అదే సమయంలో భూగర్భం నుంచి భారీ సర్పాలు ప్రత్యక్షమవ్వడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. విశ్వవిద్యాలయ ప్రాంగణం చుట్టూ సుమారు 8.07 కిలోమీటర్ల మేర శాశ్వత ప్రహరీ గోడను నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా జేసీబీలతో పునాదుల కోసం లోతుగా తవ్వకాలు జరుపుతుండగా, భూగర్భంలో భారీ రాతి శిలలతో కూడిన నిర్మాణాలు బయటపడ్డాయి. ఇవి పురాతన ఆలయ తరహా నిర్మాణాలని, చెక్కిన రాళ్లు, స్తంభాల ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ప్రాంతం యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి సమీపంలో ఉండటంతో, ఇవి కాకతీయుల కాలం నాటి ఉప ఆలయాలు లేదా ఆనాటి చారిత్రక కట్టడాల శిథిలాలు కావచ్చని చరిత్రకారులు భావిస్తున్నారు.

### బుసలు కొట్టిన సర్పాలు.. వణికిపోయిన కార్మికులు

తవ్వకాల సమయంలో కేవలం రాళ్లే కాకుండా, భూగర్భంలోని రాళ్ల సందుల నుండి అకస్మాత్తుగా భారీ నాగుపాములు బయటకు వచ్చాయి. ఊహించని విధంగా పెద్ద సంఖ్యలో పాములు ప్రత్యక్షమవడంతో అక్కడ పనిచేస్తున్న కూలీలు, జేసీబీ ఆపరేటర్లు భయంతో ప్రాణాలకు తెగించి పరుగులు తీశారు. పురాతన కట్టడాలు ఉన్న చోట పాములు దర్శనమివ్వడం ఏదో దైవిక శక్తికి సంకేతమని స్థానికులు నమ్ముతుండగా, కార్మికులు మాత్రం భయంతో పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.

### రంగంలోకి పురాతత్వ శాఖ

ఈ పరిణామాలపై స్పందించిన విశ్వవిద్యాలయ వర్గాలు, స్థానిక రెవెన్యూ అధికారులు వెంటనే పురాతత్వ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ కట్టడాలు ఏ కాలం నాటివి?, వీటి వెనుక ఉన్న చారిత్రక నేపథ్యం ఏమిటి?, భూగర్భంలో ఇంకా ఏవైనా నిర్మాణాలు ఉన్నాయా? అనే విషయాలను నిపుణులు పరిశీలించనున్నారు. అప్పటి వరకు తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని యథాతథంగా ఉంచాలని అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం ములుగు జిల్లాలో ఎక్కడ చూసినా ఈ 'అద్భుత' తవ్వకాల గురించే చర్చ జరుగుతోంది.



# సమాజానికి హాని కలిగించొద్దు

- చట్ట వ్యతిరేక కార్యకలపాలకు దూరంగా ఉండాలి
- రౌడీ షీటర్లతో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్

అక్షరదర్బార్ , మామునూరు: మామూనూర్ డివిజనల్ పరిధిలోని రౌడీ షీటర్లకు శుక్రవారం మామూనూర్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రౌడీ షీటర్లను హెచ్చరించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్లు, నేరప్రవర్తన కలిగిన వ్యక్తులు చట్టబద్ధంగా, సమాజానికి హాని కలగకుండా ప్రవర్తించాలని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, గొడవలు, బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని చెప్పారు. చట్టాలను గౌరవిస్తూ పోలీసుల సూచనలు తప్పని సరిగా పాటించాలని, అనుమానాస్పద కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే పనులు, మద్యం, జూదం, అక్రమ వసూళ్లు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనరాదని స్పష్టం చేశారు.

తమ పరిసరాల్లో ఎటువంటి నేర సంఘటన జరిగినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమాజంలో మంచిగా జీవిస్తూ ఉపాధి పొందేందుకు ప్రయత్నించాలని, ఫోన్ నంబర్, చిరునామా లేదా ఇతర వ్యక్తిగత వివరాల్లో మార్పులు వచ్చినప్పుడు వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. రౌడీ షీటర్లు తమ ప్రవర్తన మార్చుకుని చట్టానికి లోబడి జీవిస్తే సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవచ్చని, లేకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని డీసీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మామూనూర్ ఏసీపీ వెంకటేష్, మామూనూర్, గీసుగొండ, ఏనుమాముల ఇన్ స్పెక్టర్లు శ్రీనివాస్ యాదవ్, విశ్వేశ్వర్, సురేష్, సంగెం ఎస్ఐ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

- ముగ్గురు ఆడపిల్లల భవిష్యత్తుపై బెంగతో బలవన్మరణం

అక్షర దర్బార్, చిట్యాల: భర్త బాధ్యతారాహిత్యం, కుటుంబ సమస్యల కారణంగా మనస్తాపం చెందిన వివాహిత గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన గిద్దముత్తారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరికోల్‌పల్లికి చెందిన దుద్దేటి శ్రీనివాస్‌తో మౌనిక (35)కు 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. భర్త శ్రీనివాస్ ఏ పనీ చేయకుండా బాధ్యత లేకుండా తిరుగుతుండటంతో, పిల్లల భవిష్యత్తుపై బెంగ పెట్టుకున్న మౌనిక ఈ నెల 13న గడ్డి మందు తాగింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆమె శుక్రవారం మృతి చెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఎస్సై పోచంపల్లి సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మరిపెడలో రేషన్ మాఫియా గుట్టురట్టు!

### డబుల్ బెడ్‌రూమ్ ఇంట్లో 98 క్వింటాళ్ల బియ్యం సీజ్

అక్షర దర్బార్, మరిపెడ: మరిపెడ బంగ్లా పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇంటిని అద్దెకు తీసుకుని, నివాసం ఉంటున్నట్లు ముసుగు వేసి లోపల 98 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నల్లబజారుకు తరలించేందుకు సిద్ధం చేశారు. పక్కా సమాచారంతో ఆర్ఐ శరత్ చంద్ర గౌడ్, పోలీసులు మెరుపు దాడి చేసి బియ్యం బస్తాలను సీజ్ చేశారు. ఈ దందా వెనుక ముగ్గురు పాత నేరస్తుల హస్తం ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై గోడౌన్‌కు తరలించి, నిందితుల కోసం గాలిస్తున్నారు.

